ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 115 మంగళవారం 17-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

51 లీటర్ల ఆవుపాలతో స్వామివారికి రుద్రాభిషేకం..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో కార్తీకమాసం ప్రథమ సోమవా రం పురస్కరించుకొని ఉదయం 4:00 గంటలకు సుప్రభాత సేవ ఉత్తిష్ఠ గణపతికి కుంకుమ విలేపనాభిషేకం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఉదయం 6:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది అందించిన 200 రూపాయల సేవా టికెట్లు ద్వారా 350 మంది దంపతులు గర్భాలయంలో ఉన్న రుద్రేశ్వర స్వామికి ఆలయ అర్చకులు నమక చమకములతో భక్తులు ఆ రుద్రేశ్వరునికి పాలు పెరుగు తేనె నెయ్యి చక్కర పంచామృ తాలతో నవరసాలతో నారికేల జలాభిషేకాలు నిర్వహించు కున్నారు . సోమవారం దాదాపు 10,000 మంది భక్తులు ఉద యం నుండి సాయంత్రం వరకు స్వామి వారిని దర్శించుకు న్నారు.భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందించడం జరిగినది. మధ్యాహ్నం 1:00 గంటకు స్వామివారికి షోడశోపచార పూజలు నిర్వర్తించి స్వామి వారిని వివిధ పుష్పాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించ నైనది.



సాయంత్రం 6:00 గంటల నుండి ప్రదోషకాల సమయంలో భక్తుల కోరికపై రుద్రాభిషేకాలు నిర్వర్తించడం జరిగినది. చతుర్విధ పారాయణం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వర్తించడం జరిగినది. వేలాది మంది భక్తులు ఆలయ ప్రాంగ ణంలో జ్యోతి స్వరూపుడైన ఆ రుద్రేశ్వరున్నీ స్మరిస్తూ రెండు వత్తులతో నువ్వుల నూనెతో ఆవు నెయ్యితో దీపం జ్యోతి అంటూ దీపాలు వెలిగించడం జరిగింది. ఈరోజు పూజా కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోదరుడు వద్దిరాజు వెంకటేశ్వ ర్లు ఉమాదేవి దంపతులు, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి దంపతులు,ప్రముఖ న్యాయవా దులు న్యాయమూర్తులు సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు.భక్తులను ఉద్దేశించి శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం ప్రాంతానికి చెందిన ఆధ్యాత్మిక చైతన్యం కలిగించే మాతృమూర్తి శ్రీశ్రీ విశ్వంభరీమాత దేవాలయాన్ని సందర్శించి భక్తులకు కార్తీక పురాణం లోని కథను వివరిస్తూ ఈశ్వర అని భక్తితో గొంతెత్తి పిలిచినంతలోనే భక్తులను కటాక్షించే పరమ కారుణ్య మూర్తి పరమేశ్వరుడు కేవలం చెంబడు గంగతో అభిషేకం చేసినా అక్షయ పుణ్యాన్ని ప్రసాదించే భోళా మూర్తి ఈశ్వరుడు అనంతమైన కాళస్వరూపుడైనా చేర వచ్చిన అందరినీ ఆదరించే పరమ దయాళు వు రుద్రుడు ఇంతటి సర్వోన్నత దైవాన్ని పూజించి తరించడానికి సకల శాస్త్రాలు ఆగమాలు నిర్దేశిస్తున్న అర్చన విధానం రుద్రాభిషేకం శివునికి అభిషేకం చేయడానికి సర్వసా ధారణంగా వినియోగించే మంత్రాలు నమక చమకాలు శ్రీకృష్ణ యజుర్వేదంలో అంత ర్భాగంగా ఉండే నమక చమకా లను కలిపి సాధారణ పరిభాష లో రుద్రాధ్యాయం అని వివరి స్తుంటారు ఈ మంత్రాలతో శివునికి చేసే అభిషేకం అనంతమైన ఫున్యాన్ని అందిస్తుంది అని ఆమె వివరించారు. ఆలయ ఈవో డి అనిల్ కుమార్ భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు మరియు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తులు క్యూలైన్లలో ఓం నమశ్శివాయ అంటూ స్వామివారిని దర్శించుకు న్నారు. సోమవారం వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ వేద పండితులు మణికంఠ శర్మ దత్త కుమార్ శర్మ ప్రణవ్ నిర్వహించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : మంత్రి అడ్లూరి



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

ధర్మపురి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన చేయూత సామాజిక భద్రత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు చెందిన 165 మంది నూతన పింఛనుదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సామాజిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన వారికి చేయూత పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా పింఛన్లు పొందని అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతలవారీగా ప్రతి అర్హుడికి పింఛన్ అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ధర్మపురి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, పుష్కరాల అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయించి పనులు కూడా ప్రారంభించామని తెలిపారు. ధర్మపురి అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీర్చిదిద్దే బాధ్యత తనదేనని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రసూనాంభ PD DRDA రఘువరన్ , అధికారులు ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, వైస్ చైర్మన్ రామన్న, ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కంకణాల నవీన్ జ్ఞాపకార్థం చిన్నారులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి: ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దివంగత కంకణాల నవీన్ జ్ఞాపకార్థం మందమర్రి ప్రాంతంలోని చిన్నారులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీముద్దీన్ మాట్లాడుతూ కంకణాల నవీన్ మన మధ్య లేకపోయినా,వారి జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉ ందన్నారు.చిన్నారులు ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లను ఉ పయోగించడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని కొంతవరకైనా తగ్గించవచ్చనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అలాగే ఎవరైనా తమ కుటుంబ సభ్యుల పెళ్లిరోజు,పుట్టినరోజు లేదా ఇతర ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేయాలనుకుంటే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించాలని ఆయన కోరారు. వారి సహకారంతో నిరుపేదలకు, అవసరమైన చిన్నారులకు సేవా కార్యక్రమాల ద్వారా



సహాయం అందిస్తామని కంకణాల నవీన్ మన మధ్య లేకపోయినా, వారి జ్ఞాపకాలు ఎప్పటికీ మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్ కుమార్, పృథ్వీ, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఆకలి లేని సమాజం కోసం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ పాట పడుతుందని ఆయన అన్నారు.

ఈ నెల 22న ఓరుగల్లుకు కేటీఆర్ రాక..

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్... మాజీ ఎమ్మెల్యే దాస్యం..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమ కొండ జిల్లా కార్యాలయంలో సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్య లతో సమావేశాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, ఈ నెల 22న హనుమకొండ పట్టణానికి రానున్నట్లు తెలిపారు.వారి రాక సందర్భంగా నగరంలో ఒక సభ నిర్వహణకు నిర్ణయిం చారు.

సభ ఏర్పాట్లు, జనస మీకరణ, ట్రాఫిక్ నియం త్రణ, సభ సంబంధించిన ఇతర ఏర్పాట్లపై సమగ్రంగా చర్చిం చారు.సభకు సంబంధించిన ఏర్పాట్ల పై కమిటీలను ఏర్పాటు చేశారు. పార్టీలో చేరికలపై సైతం చర్చించారు. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, పరకాల, స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలోని పార్టీ శ్రేణులు ఈ సభకు పెద్ద ఎత్తున తరలిరానున్నట్లు తెలి పారు.

సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన పల్లి వినోద్ కుమార్ ,మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య,మాజీ శాసనసభ్య లు చల్ల ధర్మారెడ్డి, ఆరూరి రమేష్, మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకన్న,మర్రి యాదవ రెడ్డి, చింతం సదానందం, రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్లు వద్దిరాజ్ గణేష్, జోరిక రమేష్, సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వెంకన్న, శోభన్, మసూద్, నయీమొద్దీన్, నీలం రాజ్ కిషోర్, పోలపెల్లి రామ్మూర్తి, ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

అనంతారం-2 అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా జన జాతీయ దివస్ వేడుకలు..



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని కల్లెడ సెక్టార్ అనంతారం-2 అంగన్వాడీ కేంద్రంలో జన జాతీయ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు జన జాతీయ దివస్ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఫిల్నాజ్ మేడం, అంగన్వాడీ టీచర్ నర్సమ్మ, ఆయా లత తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి కేంద్రాల్లో రైతులు వడ్లను విక్రయించాలి

సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లోని సర్పంచులు ప్రారంభించారు. మంథని మండలం గుంజపడుగు, గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగుళూరు, ఎగ్లాస్పూర్, ఖానాపూర్, బిట్టుపల్లి, గద్దెలపల్లి, గోపాల్పూర్, చిన్న ఓదాల, కన్నాల, నాగారం, సిరిపురం ఐకెపి సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొత్త శ్రీనివాస మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐకెపి కేంద్రాల్లో వడ్లను విక్రయించాలని రైతులను కోరారు. అనంతరం గుంజపడుగు గ్రామ దండెవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రైతుల పక్షపాతి అని రైతులకు ఎలాంటి కష్టం వచ్చిన అండగా ఉంటారని పేర్కొన్నారు. రైతులందరూ ఎల్ ని నో పరిస్థితులకు



అనుకూలంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో సమ్మయ్య, ఉపసర్పంచ్ ఎల్క లక్ష్మీ సదానందం, డైరెక్టర్లు, దేవల విజయ్ కుమార్, ఉడుత పర్వతాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊదరి శంకర్, మిట్కు రామ్మూర్తి, బొల్లి సమ్మయ్య, ఉదర రాజేందర్, రాంపల్లి సమ్మయ్య, బీర్క సంతోష్, ఊదర్ లచ్చయ్య, మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోల్డెన్ టెంపుల్‌ను దర్శించుకున్న విహారయాత్రికులు



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలో గల రంగసాయిపేట, శంభునిపేట ప్రాంతంలో ఫ్యామిలీ టూర్ పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో ఈనెల 13 శుక్రవారం రోజున మహంకాళి ఆలయం ప్రాంగణం నుండి ఫ్యామిలీ టూర్ పరపతి సంఘం సభ్యులు 85 మంది విహార యాత్ర కు బయలుదేరారు ఈ విహారయాత్ర ఎనిమిది రోజులపాటు కొనసాగుతుందని కమిటీ డైరెక్టర్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు మూడవరోజు ల కర్ణాటక రాష్ట్రంలో బౌద్ధ గోల్డెన్ టెంపుల్ దర్శించుకున్నారు గౌరవ డైరెక్టర్లు మరియు సంఘ సభ్యులు 8 రోజుల ప్రయాణంలో గోల్డెన్ టెంపుల్ మరియు కుక్కి సుబ్రహ్మణ్యేశ్వర టెంపుల్ ధర్మస్థలమును దర్శించుకున్నారు.

ఇంకా చూడవలసిన ప్రదేశాలు గోకర్ణం ఉడిపి గోవా తదితర ప్రాంతాల ప్రదేశాలను సందర్శించి తిరుగు ప్రయాణం గోవా నుండి విమానంలో హైదరాబాదుకు చేరుకొని అక్కడి నుండి బస్సులో బయలుదేరి రంగసాయిపేటకు చేరుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ డైరెక్టర్ నిమ్మల సదానందం యాదవ్ కర్నే రవీందర్ శేఖర్ రెడ్డి గండి సమ్మయ్య మల్లికార్జున్ పుప్పాల రవీందర్ నేకుల స్వామి విజయ్ కుమార్ వెంకటేశ్వర్లు రాజకుమార్ బోడ కృష్ణ లింగమూర్తి ఇటబోయిన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





(సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్)

అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృ ద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దని పేర్కొన్నారు.సోమవారం జఫర్‌గఢ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన చేయూత నూత న పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మె ల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్‌గఢ్,ఐనవోలు మండలా లకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 32 మంది లబ్ధిదారులకు రూ. 13.53 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు, మరో ఐదుగురికి రూ. 1.41 లక్షల ఆర్థిక సాయం, 37 మందికి రూ. 37.04 లక్షల విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.జఫర్‌గఢ్ మండలంలో కొత్తగా ఐదు కేటగిరీల కింద 717 మందికి చేయూత పింఛన్లు మంజూ రైనట్లు తెలిపారు.

వీరిలో 168 మంది దివ్యాంగులు, 27 మంది ఒంటరి మహిళలు, ఆరుగురు పెళ్లికాని మహిళలు, 105 మంది గీత కార్మికులు, ఒక చేనేత కార్మికుడు, 410 మంది వితంతువులు ఉన్నారని వివరించారు.స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి విశేష కృషి చేస్తున్నారని, ఆయన ముందుచూపుతో నియోజక వర్గానికి సుమారు రూ. 2 వేల కోట్ల నిధులు సమకూరాయని ప్రశంసించారు. డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, దేవాదుల నీటితో సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం అభినందనీయ మన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే, ఎంపీ నిధుల నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, 2022 నుంచి కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న అర్హులైన పేదలకు ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించిందన్నారు. గ్రామాల్లో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు పింఛన్ల కోసం పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా కొత్త పింఛన్లు మంజూరు చేశారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44.50 లక్షల పింఛన్లకు అదనంగా 4.63 లక్షల కొత్త పింఛన్లు కలిపి దాదాపు 45 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరుతోందని, ఇందుకోసం ఏటా రూ. 12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం మెప్మా సిబ్బంది అందరికీ అవగాహన..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నందున ఇట్టి పథకంపై వార్డు ఆఫీసర్స్ మరియు మెప్మా సిబ్బంది అందరికీ అవగాహన కల్పించుటకు గాను మున్సిపల్ చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి అధ్యక్షతన మున్సిపల్ మెప్మా భవనంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి అవగాహన కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం అని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గౌరవ చైర్ పర్సన్‌హొహొమైలారపు లింబాద్రి మున్సిపల్ కమిషనర్‌హొహొడి శ్రీనివాస్ గౌడ్‌హొహొవైస్ చైర్మన్ ఓంకారి నవీన్‌హొహొకౌన్సిలర్స్ మరియు కో ఆప్షన్ నెంబర్స్‌హొహొవార్డ్ ఆఫీసర్స్ మెప్మా సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్‌కి విద్యార్థులు దూరంగా ఉండాలి..

మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి



డి సుధాకర్ ప్రత్యక్షహొసాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో సోమవారం రోజురోజుకి వివిధ రూపాలు మార్చుకుంటున్న డ్రగ్స్ కి విద్యార్థులు దూరంగా ఉండాలని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని నూతన జెడ్పి హైస్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలు రోజుకో రూపం సంతరించుకుంటున్న ప్రస్తుత రోజుల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు నవంబర్ 14 నుండి నవంబర్ 27, 2026 వరకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకునిహొహొస్మీమ్ 2025 కింద దేశవ్యాప్తంగా పక్షం రోజుల ప్రత్యేక అవగాహన ప్రచారం నిర్వహించబడుతోందని తెలిపారు మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక మానసిక మరియు చట్టపరమైన దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు ఉ పాధ్యాయులు కూడా వివరించాలని అన్నారుహొహొమత్తుపదార్థాలకు బానిసలైన వారిని త్వరగా గుర్తించి వారికి సకాలంలో కౌన్సెలింగ్ చికిత్స మరియు పునరావాసం హొహొందించాలని పేర్కొన్నారు బాలల హక్కులను రక్షించడం మరియు అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం లీగల్ అందుబాటులో ఉంచడం కోసం హెల్ప్‌లైన్ నంబర్లు 15100 న్యాయ సహాయం 1933హొహొమాదకద్రవ్యాల నియంత్రణ మరియు 14446 (పునరావాస హెల్ప్‌లైన్ ఉపయోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్ హొహొన్యాయవాదులు పుప్పాల భానుమూర్తి తోగిటి రాజశేఖర్ నీరటి రమణ ప్రధాన ఉపాధ్యాయులు నర్సాగౌడ్ సుధాకర్ పాల్గొన్నారు.

వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం..





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేట మున్సిపా లిటీ మరియు రూరల్ మండల పరిధిలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై మరియు ఈ నెల 22వ తేదీన సాయంత్రం 5 గంటలకు కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్న సందర్భంగా జన సమీకరణ కోసం నిర్వహించిన సమీక్ష సమావేశంలో వర్ధన్న పేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ మరియు రూరల్ మండల పరిధిలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో నిలువు దోపిడీ

వసూళ్లపై తక్షణమే అదనపు కలెక్టర్ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి : సిపిఐ



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణం చైతన్య హైస్కూల్లో యాజమాన్యం పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతోందని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ ఆరోపించారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ రాములు కు ఆయన వినతిపత్రం సమర్పించి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దుర్గరాజ్ కామెర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు కేవలం రూ. 125 ఫీజు నిర్ణయించగా, పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక్కో విద్యార్థి నుంచి ఏకంగా రూ. 1,000 వసూలు చేస్తోందని మండిపడ్డారు. అదనంగా గుంజుతున్న రూ. 875 ఏ లెక్కన వసూలు చేస్తున్నారో బహిర్గతం చేయాలని, అక్రమ వసూళ్ల రసీదులను తక్షణమే పరిశీలించాలని ఆయన కోరారు. 80 శాతం పాఠశాల ట్యూషన్ ఫీజు చెల్లిస్తేనే ఎస్ఎస్సి పరీక్ష ఫీజు స్వీకరిస్తామని యాజమాన్యం అమానుషమైన షరతులు విధిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను మానసిక, ఆర్థిక వేధింపులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యూషన్ ఫీజు బకాయిలను బోర్డు పరీక్ష ఫీజుతో ముడిపెట్టే దుశ్చర్యను తక్షణమే నిలిపివేయించాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు వివాదాల కారణంగా ఏ ఒక్క విద్యార్థి పరీక్షలకు దూరం కాకుండా రక్షణ కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాల యాజమాన్యంపై క్రమశిక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ,చామల రంగనాయ కమ్మ వృద్ధాప్య కారణాలతో ఇటీవల మృతి చెందడంతో, నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెంలోని వారి స్వగృహానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వెళ్లారు. ఈ సందర్భంగా రంగనాయ కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించా రు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారి కుటుంబానికి తన సానుభూతిని వ్యక్తం చేశారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అన్నదానం మహాదానం : మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పేదలకు అన్నార్తులకు 2047 రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నేడు టీటీడీ ధర్మశాల, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, దాతలు అందించే ప్రతి రూపాయి ప్రతి ఒక్కరి సహకారం ఆకలితో ఉన్న వారి కడుపు నింపడానికి ఉపయోగ పడుతోందని నేటి సమాజంలో ఎంతో మంది ఆకలితో అలమటిస్తున్న పరిస్థితుల్లో మనకు ఉన్న దానిలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్న వారికి పంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మన పుట్టిన రోజులు వివాహ వార్షికోత్స వాలు పండుగలు పితృ దేవతల స్మరణ వంటి శుభ సందర్భాలను పురస్కరించు కుని అన్నదాన కార్యక్రమం జరపడం ఎంతో పుణ్య మైనదని నేటి అన్నదాత లుగా గోపు వెంకటేష్ పటేల్ మాధురి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వీరి అమ్మానాన్న గోపు బాలరాజు భాగ్య దంపతులు, విరి చిన్నాన చిన్నమ్మ గోపు మల్లేశం రమాదేవి దంపతులు, కార్తీక సోమవారం సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో హైదరాబాద్ వాస్తవ్యులు తనపర్తి సంధ్యారాణి మరియు కుటుంబ సభ్యులు, మాదాడి వెంకట రాజేందర్ రావు గారి జ్ఞాపకార్థం వీరి పెద్ద కూతురు అల్లుడు ఉజ్జిని నితీష జగన్ రావు దంపతులు, చిన్న కూతురు మాదాడి శ్రీనిధి రావు, కుమారుడు కోడలు మాదాడి నిఖిల్ రావు లత దంపతులు మనుమడు ఇషాన్ రావు కుటుంబ సభ్యులు దొంతుల కృష్ణ జ్ఞాపకార్థం వీరి సతీమణి భాగ్యలక్ష్మి కుమారుడు కోడలు లవణ్ కుమార్ కాత్యాయని దంపతులు అన్నదాన శాశ్వతదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి సాంబశివ్ శైలజ దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత మరియు వీరి కొడుకులు కోడళ్ళు ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి దాతకు ట్రస్ట్ సభ్యులకు సేవలు అందిస్తున్న సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ సేవాభావం కలిగినవారు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతూ మన మందరం చేయిచేయి కలుపుదాం ఆకలి లేని సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అంతే కాకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం మానవత్వాన్ని చాటుదామని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ ప్రతాప నటరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్న ఓదాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



మన ప్రియతమ నాయకులు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ నాయకులు పి లింగయ్య యాదవ్ సంపత్ రాజబాబు శ్రీనివాస్ వార్డు సభ్యులు సిఓ సమ్మయ్య సదాశివ మా గ్రామస్తులు రైతులు సెంటర్ ఇన్చార్జీలు అమాలి సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ జిల్లా సేవా సెక్రటరీగా అల్లంకి లింగమూర్తి..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

వాసవి క్లబ్ 107ఎ ఇంటర్నేషనల్ జిల్లా సేవా సెక్రటరీగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన అల్లంకి లింగమూర్తి ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, నాయకులు, సభ్యులు, వాసవి క్లబ్ అధ్యక్షులు రామిడి రవీందర్ నాయకులు, సభ్యులు అభినందనలు తెలుపుతూ హర్షం వెలిబుచ్చారు,

రుక్మిణీ కల్యాణం



పోతన భాగవతం దశమ స్కంధం పూర్వభాగం, 'రుక్మిణీ కృష్ణ కల్యాణ' ఘట్టంతో అట్టహాసంగా, అపూర్వంగా- అపురూపంగా సమాప్తమవుతుంది. రుక్మిణీ కృష్ణ కల్యాణం జీవ జగత్ కల్యాణ సంధాయకం. శుక యోగి రాజ యోగి పరీక్షిత్తుతో- పృథివీపతీ! ఆనర్త దేశ ప్రభువు రైవతుడు బ్రహ్మదేవుని ప్రేరణచే తన పుత్రిక రేవతిని బలరామస్వామి కిచ్చి వివాహం జరిపించాడని నీకు ముందే- నవమ స్కంధంలో వివరంగా వినిపించాను.

మ॥ 'ఖగనాథుండమరేంద్రు గెల్చి సుధమున్ గైకొన్న చందంబునన్
జగతీనాథుల జైత్య పక్ష చరులన్ సాళ్వాదులం గెల్చి
ద్రగుడై చక్రి వరించె భీష్మక సుతన్ రాజీవగంధిన్ రమా
భగవత్యంశ భవన్ మహాగుణమణిన్ బాలామణిన్ రుక్మిణిన్'.

బలరామునికి పరిణయం కాగానే, పూర్వం ఖగనాథుడు- పక్షి రాజైన వినతాసుతుడు గరుత్మంతుడు సమరంలో అమరేంద్రుని గెలిచి సుధను- అమృతాన్ని సాధించినట్లు, పన్నగశాయి హరించేది దేశాధిపతి ఐన శిశుపాలుని, వాని పక్షం వహించిన సాళ్వుడు మొదలైన క్షుద్ర భూపతులను ఓడించి భద్రగుడై- శోభన మూర్తియై, భీష్మక మహారాజు పుత్రిక శ్రైష్మి- రుక్మిణిని వరించి, హరించి పాణిని గ్రహించాడు. ఆ రుక్మిణి రాజీవగంధి- పద్మం వంటి దేహ పరిమళం కలది. ఇది సామాన్యార్థం. రాజీవం అనగా నారాయణ మంత్రమని కోశార్థం. రాజీవగంధి అనగా నారాయణ మంత్రార్థమే శరీర సుగంధంగా కలిగిన నారాయణి- మహాలక్ష్మి అని పరమార్థం! రమా భగవత్యంశ భవ- సాక్షాత్ పరమేశ్వరి ఐన లక్ష్మీదేవి అంశతో ఆవిర్భవించినది. మహాగుణమణి- దీనిని, అర్థం చెప్పడం సాధ్యం కాని సమాసమని అన్నారు విశ్వనాథ వారు. శమము, దమము మొదలైన మహా- ఆత్మీయ గుణాలే మణులు. అట్టి మహా గుణమణులు కలది, మహా గుణవతీమతల్లులలో శ్రేష్ఠురాలు. బాలామణి- కన్నెలలో మిన్న. సుధమున్ గైకొన్న చందంబునన్- ఈ ఉపమానంలో రుక్మిణి సుధవంటిది- అనగా అమృత స్వరూప. 'స్వధాం సుధాం, పద్మినీం, పద్మగంధినీం' అన్న మహాలక్ష్మి నామాలు ఇచ్చట అనుంధేయాలు. 'వైనతేయశ్చ పక్షిణాం' (గీత)- పక్షులలో గరుత్మంతుడు శ్రీకృష్ణ పరమాత్మ విభూతి. ఇలా శుకయోగి పలుకగా పరీక్షిన్నరేంద్రుడు ఇట్లు ప్రశ్నించాడు..

మునీంద్రా! మునుపు గోవిందుడు స్వయంవరానికి వచ్చి భైష్మి- భీష్మక సుతను రాక్షస వివాహ (రాక్షసో యుద్ధ హరణాత్) విధానంతో గ్రహించాడని చెప్పావు. శ్రీకృష్ణుడు ఒంటరిగా వచ్చి సాళ్వాది తుంటరులను జయించి ఆ రాకుమారిని జంటగా చేకొని ఇంటికి ఎలా చేరగలిగాడు? అంతేకాక బ్రాహ్మణోత్తమా!

శా॥ 'కల్యాణాత్మకమైన విష్ణుకథ లాకర్ణించుచున్ ముక్తవై
కల్యుండెవ్వడు తృప్తుడౌనవి వినంగా గ్రొత్తలౌచుండు సా
కల్యం బేర్పడ భూసురోత్తమ! యెఱుంగం బల్కవే రుక్మిణీ
కల్యాణంబు వినంగ నాకు మదిలో గౌతూహలం బయ్యెడిన్'-

'అభయమిచ్చే శుభదాయకాలైన విష్ణు కథలు పటుతరం- శ్రద్ధగా వింటేచాలు, కటువైన మనో వికారాలు- అశుభ వాసనలన్నీ మటుమాయమైపోతాయి. అలా మనసులోని మలదోషాలు తొలగిపోయిన వాడెవడూ ఇలలో ఆ గాథలు వింటూ తృప్తి చెందడు. ఇక చాలని అనడు. ఏల? ఆ కథలు నిత్య నూతనాలు- విన్నకొద్దీ ఎప్పటికప్పుడు సరికొత్తగా ఉంటాయి. 'రుక్మిణీ కల్యాణం' కథ వినాలని నాకు చాలా కుతూహలం- ఉబలాటంగా ఉంది. కాన సమగ్రంగా వినిపించు'. సహజ పండితుడు కవన శిల్పి పోతన చెక్కిన రసవత్తరమైన అనేక లసత్తర- జాజ్వల్యమాన మహత్తర కళాఖండాలలో 'రుక్మిణీ కల్యాణం' ఒకటి. శ్రవణ భక్తుడైన ఉత్తరా తనయుడు పరీక్షిత్తు కథా శ్రవణం పట్ల తనకున్న ఉత్సుకతని పైవిధంగా కనపరచాడు. శ్రవణానికున్న శక్తిని గ్రహించిన ఏ వ్యక్తికైనా ఎంత విన్నా తనివి తీరదు. విన్నకొద్దీ వాని శ్రవణేచ్ఛ వృద్ధి పొందుతుందని మనవి. పూర్వ పుణ్యం లేకపోతే శ్రవణేచ్ఛ కలుగదు. 'నరాస్తే పశవః ప్రోక్తా యేషాంన శ్రవణాదరః'- శ్రవణం పట్ల శ్రద్ధాభక్తులు లేని మనుష్యులు పశు సమానులని స్మృతి. 'అనఘా! ఆసక్తితో ఆలకించే రసజ్ఞ- భావుక హృదయులకు 'స్వాదు స్వాదు పదే పదే'- మాటమాటకు అధిక మధురమైనవి విష్ణు కథలు. యోగ యాగాదులతో మేము తృప్తులం. కాని, కథా శ్రవణంలో అతృప్తులం' అని అంటారు సూతమునితో శౌనకాది మహర్షులు.

క॥ 'భూషణములు సెవులకు బుధ
తోషణము లనేక జన్మ దురితౌఘ విని
శ్శోషణములు మంగళతర
ఘోషణములు గరుడ గమను గుణ భాషణముల్'

'గురుదేవా! గరుడగమనుని- నీలవర్ణుని వెన్నుని గుణగణాలు వర్ణించే సంభాషణలు కర్ణభరణాలు- చెవులకు అలంకారాల వంటివి. అవి బుధులకు ('బుధా భావ సమన్వితాః'- గీత) భక్తి భావ మండితులైన పండితులకు నిండైన ఆనందాన్ని అందించేవి. పలు జన్మల పాప సమూహాలను రూపుమాపేవి. అవి వాస్తవంగా సకల శుభ వ్రాతా- సమూహాలకు భేరీ మృదంగ ఘోషణాలు- మ్రోతలు!' 'విష్ణు కథాః నిత్య నూతనాః'- 'అవి వినంగా గ్రొత్తలౌచుండు'.. ఆహా! ఎంత అందమైన అనువాదం. ఐనా, డెందంలో తృప్తి- ఆనంద పడక, శ్రవణ భక్తి యెడల తనకున్న సడలని శ్రద్ధాసక్తులను పరీక్షిత్తు ముఖతః వీనుల విందైన పై కంద పద్యంలో పొందుపరచకుండా ముందుకు సాగలేకపోయాడు భక్త కవి చందురుడు పోతన్న.

శుక ఉవాచ- రాజా! విను, కుండిన నగరం రాజధానిగా గల విదర్భ దేశానికి ప్రభువు భీష్మకుడు. అతడు మహావీరుడు. దొడ్డ- గొప్పరాజు. ఆయనకు ఐదుగురు పుత్రులు. పెద్దవాడు రుక్మి అనయుడు- నీతిమాలినవాడు. రుక్మరథ, రుక్మబాహు, రుక్మకేశ, రుక్మమాలులు అతని అనుజులు. ఈ ఐదుగురికి కడగొట్టు చెల్లెలై భీష్మకుడికి ఒక కుమార్తె కలిగింది. ఆమె 'రుక్మిణి' అను నామధేయంతో ప్రసిద్ధి గాంచింది. 'రుక్మము' అనగా హిరణ్యం- బంగారం. హిరణ్యం పరబ్రహ్మకు ప్రతీకం. 'హిరణ్యవర్ణాం హరిణీం'- హిరణ్యవర్ణ- మేలిమి బంగారు చాయ కలిగిన రుక్మిణి పరబ్రహ్మను తెలియజేయు బ్రహ్మవిద్యా స్వరూపిణి. భీష్మకుడు దొడ్డరాజు. ఏమిటా దొడ్డతనం- పెద్దరికం? అంటే స్థితప్రజ్ఞత్వం, బ్రహ్మనిష్ఠత్వం! భీష్మకుడు బ్రహ్మవేత్త కాకపోతే రుక్మిణికి- బ్రహ్మవిద్యకు జనకుడు కాగలడా?

'చంద్రాం చంద్ర సహోదరీం'- శుక్లపక్షంలోని చంద్రరేఖ వలె రుక్మిణి దినదిన ప్రవర్ధమానురాలవుతూండగా, 'పుణ్యగంధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభాం'- ఆమె 'ప్రభా'- కాంతిరూపిణి కాన భీష్మకుని రాజమందిరం ఓజ- శోభాకాంతులతో తేజరిల్లింది. రుక్మిణీ బాల తన తొలి యౌవనంలో పితృగృహానికి వస్తున్న అతిథుల వలన అచ్యుతుని- కృష్ణుని రూప, బలాది సద్గుణాలను విని, తనకతడే తగిన వరుడని నిశ్చయించుకుంది.

క॥ 'ఆ లలన రూపు బుద్ధియు
శీలము లక్షణము గుణము జింతించి తగన్
బాలారత్నము తనకి
ల్లాలుగ జేకొందుననుచు హరియుం దలచెన్'

'ఆ బాలామణియగు రుక్మిణి రూపం, వివేకం, శీలం- సత్ప్రవర్తన, శుభ లక్షణాలు, సద్గుణాలు అన్నీ గ్రహించి ఆ లీలా మానుష విగ్రహుడు కూడా ఆమెను తనకు ఇల్లాలుగా స్వీకరించాలని నిర్ణయించుకున్నాడు' రుక్మిణీ కృష్ణులు పరస్పరం ఇలా పెండ్లాడాలని తీర్మానించుకోగా%

ఉ॥ 'బంధువులెల్ల గృష్ణునకు బాలికనిచ్చెదమంచు శేముషీ
సింధువులై విచారములు సేయగ వారల నడ్డుపెట్టి దు
స్సంధుడు రుక్మి కృష్ణునెడ జాల విరోధము జేసి మత్తపు
ష్పంధయ వేణినిత్తు శిశుపాలున కంచు దలంచెనంధుడై'.

శుకుడు- 'రాజా! బుద్ధిమంతులైన బంధుజనులందరూ రుక్మిణిని కృష్ణునకిచ్చి వివాహం చెయ్యాలని ఆలోచనలు జరుపుతుండగా, వారందరినీ త్రోసిరాజని- తిరస్కరించి దుష్టుడు, అంధుడు- అజ్ఞాని ఐన రుక్మి మాత్రం కృష్ణుని పట్ల- 'చోరుడని, జారుడని, రాజ్య హీనుడని' మిక్కిలి విరోధం వహించి, మత్తపుష్పంధయ వేణిని- గండు తుమ్మెదల పిండు (బారు) వంటి నల్లని జుట్టు- జడగల, తన చెల్లెలిని తనకిష్టుడు, చేది రాజైన శిశుపాలునికి కట్టబెట్టాలని పట్టుబట్టాడు.' బంధువులు శేముషీ సింధువులు- సముద్రమంత విశాలమైన బుద్ధి గలవారెలా అయ్యారు? అంటే, రుక్మిణీ కృష్ణులు 'మాతాచ కమలాదేవీ పితాదేవో జనార్దనః'- ప్రకృతి పురుషులు, జగజ్జననీ జనకులైన లక్ష్మీనారాయణులు అన్న స్పృహ, స్ఫురణ ఉన్నవారు కనుక. రుక్మి దుస్సంధుడు- దుష్టమైన సంధ- ప్రతిజ్ఞ, సంయోగం కలవాడు. ఏమిటా ప్రతిన? చెల్లెలు రుక్మిణిని శిశుపాలునికి ఇస్తానని వానికి ఇచ్చిన పొల్లు- వ్యర్థమైన మాట. మరి ఆ దుష్టమైన సంయోగం- కూర్పు ఏమిటి? రుక్మిణికి ఇష్టం లేని శిశుపాలుని వరునిగా వరించడం.

శిశు, బాల శబ్దాలకు వేదాంత శాస్త్రంలో 'అజ్ఞాని' అని అర్థం. 'శిశుపాలుడు' అనగా అజ్ఞానులను పెంచి పోషించే మహామూరా?గ్రేసర చక్రవర్తి అని తాత్పర్యం. రుక్మి అంధుడు- అనగా కళ్లు లేని కబోది అని కాదు. కళ్లున్నా సత్యాన్ని కనలేనివాడు. తత్తం 'కృష్ణస్తు భగవాన్ స్వయం'- (కృష్ణుడు సాక్షాత్ భగవంతుడు) అని తెలియని వాడని అర్థం. బ్రహ్మవిద్యను అనధికారి, అయోగ్యునికి- అజ్ఞానికి సమర్పించబూనటమే రుక్మి అంధత్వం. సూర్యుని ప్రభావం గుడ్లగూబకేమి తెలుస్తుంది? పై ఉత్పలమాలకి మూల శ్లోకం 'బంధూనా మిచ్ఛతాం దాతుం..' చాల స్వభావోక్తిగా- వాచ్యార్థ ప్రధానంగా ఉంది. (రాజా! బంధువులంతా తన చెల్లిని నల్లనయ్యకు ఇవ్వాలని ఉవ్విళ్లూరు- తహతహలాడుచుండగా కృష్ణద్వేషి రుక్మి మాత్రం వారిని వారించి, ఆమెకు చైద్యు- శిశుపాలుని వరునిగా చేయ ఇచ్చగించాడు). కాని, అమాత్యుడు ఈ స్వభావోక్తిని గాఢమైన గూఢోక్తిగా మలచి పై ఉత్పల (కలువపూల) మాలలో స్వారస్యంతో కూడిన ఆధ్యాత్మిక- తాత్త్వికమైన అర్థ పరిమళాలు గుబాళింపజేశాడు.

దేవుడు వేసిన తీపి దండన



మానవ సమాజంలో పండుగలకు ఎల్లప్పుడూ ఒక విశేషమైన స్థానం ఉంది. 'ఆనందమయో అభ్యాసాత్' అని చెప్పినట్టు ప్రతి జీవాత్మ నిత్యం ఆనందం కోసమే పరితపిస్తుంటుంది. పండుగల ఉద్దేశం కూడా ఆ ఆనందాన్ని మనకు చేరువ చేయడమే. ప్రపంచంలోని మారుమూల ప్రాంతాలలో కూడా నేడు ఆనందోత్సాహాలతో నిర్వహించుకుంటున్న ఎన్నో ఆధ్యాత్మిక ఉత్సవాలను ఈ ప్రపంచానికి పరిచయం చేసినవారు భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాదులవారు. అలా వారు పరిచయం చేసిన దండన మహోత్సవాన్ని గురించి మీరెప్పుడైనా విన్నారా? ఏడాదికోసారి జూన్ నెలలో నిర్వహించే ఈ పానిహటి చిడా-దహి దండన మహోత్సవం విశేషాలివి..

దండన అంటే అపరాధికి వేసే శిక్ష. మరి దాన్ని ఉత్సవంగా జరుపుకొనే సంప్రదాయమూ ఉంది. బ్రహ్మ-మధ్వ-గౌడీయ సంప్రదాయాన్ని అనుసరించే వారంతా దండన మహోత్సవాన్ని కన్నులపండువగా చేసుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా కృష్ణ తత్త్వాన్ని ప్రచారం చేస్తున్న హరేకృష్ణ మూమెంట్ ఈ వేడుకను పానిహటి చిడా-దహి దండన-మహోత్సవంగా నిర్వహిస్తున్నది. సుమారు 500 ఏండ్ల కిందట (క్రీ.శ. 1516) పశ్చిమ్ బెంగాల్‌లోని పానిహటి ప్రాంతంలో శ్రీ చైతన్య మహాప్రభువుల కాలంలో ఈ వేడుక నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా అటుకులు (చిడా) పెరుగు (దహీ) కలిపి తయారుచేసిన మధుర పదార్థాలను భక్తులందరికీ పంచారు. ఈ ఉత్సవాన్ని నిర్వహించడం వెనుక ఆసక్తికరమైన కథ ప్రచారంలో ఉంది.

బ్రహ్మ-మధ్వ-గౌడీయ సంప్రదాయంలో కృష్ణ నామ సంకీర్తన మార్గాన్ని విశేషంగా ప్రచారం చేసిన మహాభాగవతులైన ఆచార్యులెందరో ఉన్నారు. వీరందరిలో షడ్గోస్వాములుగా పేరొందిన ఆరుగురు గోస్వాములు బృందావనంలో ఉండేవారు. అత్యంత ఆకర్షణీయమైన లౌకిక భోగాలన్నిటినీ వీధిలోని గులకరాళ్లలా పరిత్యజించిన పరమహంస భక్తశిఖామణులు వీరు. బృందావనంలో లుప్తమైపోయిన అనేకానేక పవిత్ర స్థలాలను వెలికితీసి, కృష్ణ తత్త్వాన్ని అద్భుతమైన తమ రచనలతో లోకానికి అందించిన మహనీయులు. వీరిలో ఒకరు శ్రీల రఘునాథ దాస గోస్వామి. ఆయనే ఈ దండన ఉత్సవానికి మూలకారకుడు. అత్యంత సంపన్నులైన జమీందారు కుటుంబంలో పుట్టారు రఘునాథదాసు. చిన్నప్పటి నుంచి ఆయనకు శ్రీచైతన్య మహాప్రభువన్నా, శ్రీకృష్ణుడన్నా అమితమైన ఆసక్తి. గొప్ప సంపదలు ఉన్నప్పటికీ, వాటిపై ఆసక్తి మాత్రం ఉండేది కాదు. చిన్నతనంలో రఘునాథుడు ఒకసారి నామాచార్యులైన శ్రీ హరిదాస ఠాకూర్ మహాశయులను కలుసుకున్నారు. ఆధ్యాత్మిక పథంలో అడుగులు వేశారు. సాధు మహాత్ముల ఆశీర్వచనాలు భగవంతుడి సాక్షాత్కారానికి సోపానాలు అవుతాయి. అలా కొంతకాలానికి శ్రీ చైతన్య మహాప్రభువు సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన తర్వాత శాంతిపూర్ గ్రామంలో రఘునాథదాసు ఆయన్ను దర్శించుకున్నారు. ఆ క్షణమే తన సర్వస్వాన్నీ మహాప్రభువుల సేవకే అంకితం చేయాలనుకున్నారు. కొన్నాళ్లకు జగన్నాథపురిలోని చైతన్య మహాప్రభువును ఆశ్రయించాలని పలుమార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. ఇదిలా ఉండగా, ఒకనాడు రఘునాథదాసు మదిలో ఒక ఆలోచన మెదిలింది. తాను ముందుగా శ్రీ నిత్యానంద ప్రభువు అనుగ్రహం పొందగలిగితే, శ్రీ చైతన్య మహాప్రభువును చేరే మార్గం సుగమం అవుతుందనుకున్నారు. గౌడీయ పరంపరలో శ్రీ నిత్యానంద ప్రభువు ఆదిగురు తత్వానికి నిదర్శనం. గురువు కృపతోనే జీవుడు భగవంతుడి సన్నిధానాన్ని చేరగలడని సకల వేదాలూ వివరిస్తున్నాయి! గురువు ఆశీస్సుల కోసం పానిహటి గ్రామానికి వెళ్లారు రఘునాథదాసు. అల్లంత దూరం నుంచి నిత్యానంద ప్రభువును దర్శించుకున్నారు. అయితే, ముందుగా గురువును ఆశ్రయించనందుకు గానూ, నిత్యానందుల వారు రఘునాథదాసును మందలిస్తూ 'దొంగలా దూరంగా దాక్కున్న నీకు నేను దండన విధిస్తున్నాను. ఇక్కడి భక్తులందరికీ వెంటనే అటుకులు, పెరుగుతో తయారుచేసిన మధుర పదార్థాలను అందించు' అని ఆదేశించారు. ఆ మాటలకు ఎంతో సంతోషించిన రఘునాథదాసు రుచికరమైన చిడా-దహి (అటుకులు, పెరుగు) వంటకాలతో గొప్ప ఉత్సవాన్నే ఏర్పాటుచేశారు. ఇదే తన భక్తుడికి భగవంతుడు వేసిన తీపి దండన! రఘునాథదాసు భక్తి భావానికి శ్రీ నిత్యానందులు అత్యంత ప్రసన్నులు అయ్యారు. ఆయన అనుగ్రహం పొందిన రఘునాథుడు తర్వాతి కాలంలో చైతన్య మహాప్రభువుల సంకీర్తన ఉద్యమ ప్రచారంలో ప్రథములై గోస్వామి స్థాయిని చేరగలిగారు. ఆనాటి ఆ తీపి దండనకు గుర్తుగా చిడా-దహి మహోత్సవం ఏటా జూన్ నెలలో నిర్వహిస్తుంటారు. ఈ ఉత్సవాన్ని ఇంటిల్లిపాదీ సులభంగా నిర్వహించుకోవచ్చు. అటుకులు, పాలు, పెరుగు, చక్కెర లేదా బెల్లం, పండ్లను కలిపి వంటకాలను సిద్ధం చేసి స్వామికి నివేదించాలి. ఆ ప్రసాదాన్ని మీ కుటుంబ సభ్యులందరికీ పంచిపెట్టి స్వీకరించడం ద్వారా భగవంతుని దివ్య ఆశీస్సులను పొందవచ్చు. మీకు సమీపంలోని హరేకృష్ణ మందిరంలో జరిగే ఉత్సవంలో పాల్గొనే ప్రయత్నం చేయండి. ముఖ్యంగా, ప్రతిరోజూ హరే కృష్ణ మంత్రాన్ని జపిస్తూ ఆనందంగా జీవించండి.

చింత చిగురును మిస్ చేసుకోకండి

దాని వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (ప్రజాక్రాంతి) జూన్ :10: చింత చచ్చినా పులుపు చావలేదు%% అన్న సామెతను మీరు వినే ఉంటారు. ఆయా సందర్భాల్లో దీన్ని మనం పోలిక కోసం ఉపయోగిస్తుంటాం. అయితే పులుపు సంగతి ఎలా ఉన్నా చింతను తీసుకోవడం వల్ల మనకు ఆరోగ్యకర ప్రయోజనాలే కలుగుతాయి. ప్రధానంగా ఈ కాలంలో విరివిగా లభ్యమయ్యే
చింత చిగురుతో ఎన్నో లాభాలు ఉన్నాయి. రుచికరమైన ఆహారంగానే కాక దీన్ని తినడం వల్ల మనకు ఆరోగ్యం కూడా కలుగుతుంది. ఈ క్ర మంలో చింత చిగురును నిత్యం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్గా పనిచేసి విరేచనం సులభంగా అయ్యేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది. పైల్స్ ఉన్న వారికి కూడా చింత చిగురు బాగానే పనిచేస్తుంది.
2. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల చింత చిగురు చెడు కొలెస్ట రాల్ను తగ్గించి అదే క్రమంలో మంచి కొలెస్ట రాల్ను పెంచుతుంది.
3. వణుకుతూ వచ్చే జ్వరం తగ్గాలంటే చింత చిగురును వాడాలి. ఎందుకంటే ఇందులోని ఔషధ కారకాలు వైరస్ ఇన్ఫెక్షన్లపై పోరాడుతాయి.
4. చింత చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
5. వేడి వేడి మసాలా పదార్థాలు తినడం వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను చింత చిగురు తగ్గిస్తుంది.
6. గుండె జబ్బులు రాకుండా చూస్తుంది. శరీరంలో ఎర్రరక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
7. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది.
8. జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలగించడంలో చింత చిగురు బాగా ఉపయోగపడుతుంది.
9. చింత చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇందు వల్ల ఇది శరీరరోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్ గుణాలు దీంట్లో ఉన్నాయి.
10. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసే ఔషధ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
11. తరచూ చింత చిగురును తింటే ఎముకలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి.
12. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారు చింత చిగురును తమ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.
13. డయాబెటిస్ ఉన్న వారు కూడా చింత చిగురును వాడవచ్చు. ఇది వారి రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.
14. ఆల్కహాల్ను ఎక్కువగా సేవించడం వల్ల కలిగే హ్యాంగోవర్ నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది.
15. చింత చిగురును పేస్ట్లా చేసి దాన్ని కీళ్లపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది.
16. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలు చింత చిగురులో ఉన్నాయి. ఇది యాస్ట్రిజెంట్లా పనిచేస్తుంది.
17. నేత్ర సంబంధ సమస్యలను కూడా చింత చిగురు దూరం చేస్తుంది. కళ్లు దురదగా ఉన్నప్పుడు కొంత చింత చిగురు తింటే ఉపశమనం కలుగుతుంది.

ఈ ఆహారాలు థైరాయిడ్ ఔషధాలు

మన శరీర జీవక్రియలు సక్రమంగా సాగడంలో థైరాయిడ్ గ్రంధిది కీలకపాత్ర. పోషకాహార లోపం, మారిన జీవనశైలి వల్ల ఎంతోమంది థైరాయిడ్ సమస్యల బారినపడుతున్నారు. అందువల్ల థైరాయిడ్ ఆరోగ్యానికి అండగా నిలిచే కొన్ని రకాల పదార్థాలను మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.

ఉసిరి: ఇందులో విటమిన్ సి ఎక్కువ. థైరాయిడ్ ఆరోగ్యానికి ఉసిరి గొప్ప ఉపకారి. ఇది వెంట్రుకలకు మంచి టానిక్ కూడా. చుండ్రును నివారిస్తుంది. కుదుళ్లను బలోపేతం చేస్తుంది.

మాడుకు రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. అలా వెంట్రుకల పెరుగుదలకు దోహదపడుతుంది.

కొబ్బరి: థైరాయిడ్ రోగులకు కొబ్బరి ఉత్తమమైన ఆహారం. మందకొడిగా సాగే జీవక్రియల క్రమాన్ని కొబ్బరి మెరుగుపరుస్తుంది. ఇందులో మీడియం చైన్ ఫ్యాటీ ఆమ్లాలు (ఎంసీఎఫ్ఏ), మీడియం చైన్ ట్రై గ్లిజరైడ్స్ (ఎంటీసీ) పుష్కలం. ఇవి జీవక్రియ రేటు మెరుగుపడటంలో సహాయపడతాయి.

గుమ్మడి గింజలు: గుమ్మడి గింజల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. మన శరీరం విటమిన్లు, మినరల్స్ను గ్రహించడంలో జింక్‌ది కీలకపాత్ర. శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌ను సమన్వయం చేయడంలో, సమతూకంలో ఉంచడంలో సహాయకారిగా ఉంటుంది.

కన్నెపల్లిలో ఘనంగా బిర్సా ముండా జయంతి..



తిరుపతి ప్రత్యక్ష సాక్షి, మంచిర్యాల, జిల్లా స్టాఫ్ రిపోర్టర్

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలో బిర్సా ముండ 151,జయంతిని ఎస్టి మన్నె కోలావర్ ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళులు, అర్పించారు, ఈ సందర్భంగ కొలవార్ ఎస్టి మన్నే, సంఘం జిల్లా నాయకులు వెంకటేష్, మాట్లాడుతూ ఎస్టి కోలావార్ గిరిజనుల కోసం బిర్సా ముండా అనేకమైన కృషి చేశారు గిరిజన ఆదివాసీల కొరకు ఎన్నో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు, మేము కొలవారు కులస్తులము బిర్సగారికి మరి ఎంతో రుణపడి ఉన్నామని భవిష్యత్తులో కూడా ఉంటామని తెలిపారు, తన ఆశయాల కోసం మేమంతా మన్నె కొలవార్ కులస్తులం సంఘటితంగా పోరాటాల దిశగా ముందుకు సాగుతామని తన ఆశయాలను నెరవేరుస్తామని తన ఆశయాల కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు, తన పేరట పండ్లు, స్వీటు, పంపిణీ చేశామన్నారు, పాలకులు తమ మన్నే, కొలవారు కులస్తులను గుర్తించడం లేదన్నారు, ఇప్పటికి ఎస్టీల అభివృద్ధి కొరకు కృషి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, తామంతా వెనుకబడిన జాతులు కాబట్టి బలహీనవర్గాల ఎస్టి ఆదివాసి కులం అనేన మమ్ముల అంత హీనంగా చూస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

పాలకులు పట్టించుకోవడం లేదన్నారు తినడానికి తిండి లేక, ఉండడానికి ఇల్లు లేక, అలమటిస్తూ కనీసం కుటుంబాలను పోషించుకోలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఆందోళన చెందారు, మమ్ముల మా కులస్తులపైన ప్రభుత్వ పాలకులు ప్రభుత్వాలు దృష్టి పెట్టి మా అభివృద్ధి పైన మా కులం వారికి ఉపాధి కల్పించాలని అభివృద్ధి పైన చర్యలు తీసుకొని కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఎస్టి కోలావర్, మన్నేవారు, కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, గడ్డం వినోద్ బెల్లంపల్లి ఎమ్మెల్యే, మరియు సర్పంచులు ప్రజా ప్రతినిధులు, ఎస్టి కులవర్ మన్నె వారు జాతుల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజనుల సమస్యలపై వారు స్పందించాలని సంక్షేమ పథకాలు, అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఎన్నికలు రాగానే ఎస్టి మన్నేవారు కొలవార్, ప్రజల ఓట్లు అవసరము కానీ గద్దెనెక్కిన తర్వాత ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తారు అని విమర్శించారు పాలకులు ఎస్టీ కొలవారు మన్నేవారు ప్రజల బాగోగులు అవసరం లేదా ఇది ఎంతవరకు సమంజసం అని వెంకటేష్ ప్రశ్నించారు, ఇప్పటికైనా పాలకులు అధికారులు ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు, ఈ కార్యక్రమంలో మన్నెవారు ఎస్టి కొళావార్ నాయకులు చిత్తపుడి వెంకటి పోతురాజుల, బాయక్క, సమ్మయ్య, భీమేష్, నాగులు, వెంకటి, నాగేష్, రాజన్న, స్వామి, మహేష్, కడప భీమన్న సీసాపంజలి సీస,పండు తదితరులు పాల్గొన్నారు.

నీరుకుళ్ళ సిద్ధి లింగేశ్వర ఆలయ దర్వాజ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఆత్మకూరు మండలం నీరు కుళ్ళ గ్రామంలోని శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ దర్వాజ ప్రతిష్ఠాపన మహోత్స వం వేడుకకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు.

ఆలయానికి విచ్చేసిన ఆయనకు నిర్వాహకులు, గ్రామ పెద్దలు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్వాజ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో డిసిసి ప్రోగ్రాం ఇంప్లి మెంటేషన్ కమిటీ ఛైర్మన్, హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ మరియు పిఏసిఎస్ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహా రెడ్డి మరియు ఆత్మకూర్ మండల అధ్యక్షులు రేవూరి జలందర్ రెడ్డి, గ్రామ సర్పంచి తడక నీరజ, సీనియర్ నాయకులు ఉడుత మహేం దర్,పోనుగోటి సత్యనారా యణ, రాజేందర్, అర్వం సతీష్, వార్డ్ మెంబర్ మానగాని రాకేశ్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

గంగాపురి అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి 4వ వార్డులో నెలకొన్న అభివృద్ధి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు యువకులతో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాపురిలో క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి, బొక్కల వాగు వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు, హనుమాన్ దేవాలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం, గంగాపురి స్టేజ్ నుంచి రెడ్డి చెరువు వరకు రోడ్డు విస్తరణ, వాటర్ ప్లాంట్ ఏర్పాటు తదితర ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వార్డులో ప్రజలకు అవసరమైన ఈ అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

కౌన్సిలర్ విజ్ఞప్తుల పై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, గంగాపురిలోని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు మాట్లాడుతూ.. గంగాపురి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, వార్డులోని ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో పాటు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే వరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

పెండ్యాల రామ్ కుమార్ సేవలు మరువలేనివి

మహావాది సతీష్ కుమార్

సంతాప సభలో ఘన నివాళులు.. జర్నలిజం రంగానికి తీరని లోటు



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని డివిజన్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్, ప్రజాక్రాంతి జర్నలిస్ట్ కీర్తిశేషులు పెండ్యాల రామ్ కుమార్ మృతి జర్నలిజం రంగానికి తీరని లోటని మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ అన్నారు. పెండ్యాల రామ్ కుమార్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి రామ్ కుమార్ అని కొనియాడారు. జర్నలిస్టుగా తన కలం ద్వారా ప్రజల గొంతుకగా నిలిచి, సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులకే కాకుండా జర్నలిస్టు మిత్రులకు, ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కీర్తిశేషులు పెండ్యాల రామ్ కుమార్ కు మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.

జర్నలిస్టుల సేవలకు ఘన గుర్తింపు..

పోతంగల్ ఉమ్మడి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దత్తుకు మోరిల్ శ్రీనివాస్ రావు సన్మానం



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

బాన్సువాడ నియోజకవర్గం ప్రజల గొంతుకగా నిలుస్తూ, సమాజంలో జరిగే ప్రతి పరిణామాన్ని అక్షరరూపంలో ప్రజల ముందుకు తీసుకెళ్లే పాత్రికేయుల సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మోరీల్ శ్రీనివాస్ రావు అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోతంగల్ ఉమ్మడి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించి, జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి గౌరవించడం పట్ల ఆయన ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా మోరీల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా ఎంతో కీలకమైన బాధ్యతను నిర్వర్తిస్తోందని పేర్కొన్నారు. సమాజంలో జరిగే పరిణామాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో స్థానిక జర్నలిస్టులు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఎండనక, వాననక ప్రజల మధ్య ఉంటూ వార్తల సేకరణలో భాగంగా పాత్రికేయులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.

వార్తలు రాయడమే కాకుండా సమాజంలో చైతన్యం తీసుకురావడం, ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడం, నిరుపేదలు, రైతులు, సామాన్య ప్రజల సమస్యలకు అక్షరరూపం ఇవ్వడం పాత్రికేయుల బాధ్యతలో ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్టు నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా తన వృత్తి ధర్మాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం పాత్రికేయులు సమాజానికి అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, వారిని గౌరవించడం మనందరి బాధ్యత అని మోరిల్ శ్రీనివాస్ రావు అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం సంతోషకరమైన వాతావరణంలో జరిగింది. పాత్రికేయుల పట్ల గౌరవాన్ని చాటుతూ వారిని సత్కరించడం పలువురిని ఆకట్టుకుంది. ఇలాంటి కార్యక్రమాలు పత్రికా రంగానికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు పాత్రికేయులు, సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల యాదవరావు, క్యాషియర్ లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్రాఫ్ హాలిడే ప్రకటించినందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల నిరసన..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్



బాన్సువాడ నియోజకవర్గం నిజాంసాగర్ ఆయకట్టు రైతుల పక్షాన.. రబ్బీ పంటకు నీరు ఇవ్వాలని డిమాండ్.. నిజాంసాగర్ ఆయకట్టు కింద ఉన్న రైతుల పక్షాన, ప్రభుత్వం రబ్బీ పంట వేయద్దని క్రాప్ హాలిడే ప్రకటించినందుకు నిరసనగా బి.ఆర్.ఎస్. పార్టీ ఆధ్వర్యంలో రైతుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోరిల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 5 డిమాండ్లను ఉద్దేశించి మాట్లాడారు రబ్బీ పంటకు నీరు ఇవ్వాలి, నిజాంసాగర్ ప్రాజెక్ట్ లో 9 .10 టీఎంసీలు ఉంది అట్టి నీటిని 4 దఫాలు విడుదల చేసిన ఇంకా నిజం సాగర్ లొ నీరు నిల్వ ఉంటాయి 1.పంట పొలాలకు నీరు విడుదల చేయాలి డిమాండ్ 2.రోజుకు 18 గంటల విద్యుత్ నిరంతరంగా ఇవ్వాలని రైతులు నినాదాలు చేశారు 3.ప్రభుత్వం ప్రకటించిన క్రాప్ హాలిడేను రద్దు చేయాలని, 4.రైతు బతుకు కోసమే మా పోరాటం 5. రైతుల పొట్ట కొట్టొద్దు రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోరిల్ శ్రీనివాస్ రావు, డా..హకీం , అంజిరెడ్డి, సాయినాథ్ ,శ్రీనివాస్, ఖాదర్, గులాబీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బోర్వేలును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ..

ప్రత్యక్షసాక్షి, సుల్తానాబాద్

గత కొంతకాలంగా మున్సిపల్ పరిధిలోని 6, 7 వార్డులలో గల స్మశాన వాటిక బోర్వేల్ గత కొంతకాలంగా పనిచేయక పోవడంతో, స్మశాన వాటిక వద్ద స్నానాలకు, ఇతర అవసరాలకు నీటి కొరత ఏర్పడడంతో, ఆరు ఏడవ వార్డు ప్రజలు ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ లను రెండు బోర్వేలను పునరుద్ధరించాలని ఆదేశించగా, వెంటనే స్పందించి బోర్వేల్ పునరుద్ధరించారు. పునరుద్ధరించిన బోర్వేల్ ను సోమవారం మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్ యాదవ్ లు మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ విజయ రమణారావు సుల్తానాబాద్ మున్సిపల్ ను సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలతో నిరంతర అభివృద్ధి ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో ఏ అభివృద్ధి పని అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తున్నందుకు ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో ఆరు ఏడు వార్డులలో ఇంకా అపరిస్మృతంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేస్తామని వారు స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయలతో రెండు బోర్వేల్ లను పునరుద్ధరిస్తున్నట్లు, ఎస్సీ స్మశాన వాటిక బోర్వేల్ కు లక్ష రూపాయలు, శాంతినగర్ బోర్వేల్ కు లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలతో రెండు బోర్వేల్లను పునరుద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. శాంతినగర్ లో బోర్వేల్ పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు న్యాతరి ప్రభాకర్, ఆరేపల్లి ఇలా రావు, న్యాతరి శ్రీనివాస్, న్యాతరి దేవేందర్ ,కుమార్, ఆరేపల్లి హేమన్ రాజ్,న్యాతరి దుర్గయ్య, తాల్లపల్లి ఎల్లయ్య, మహంకాళి శంకరయ్య తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్ప అన్నదాన ట్రస్టు చారిటబుల్ ట్రస్ట్ నూతన భవన ప్రారంభోత్సవం.



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

వేద బ్రాహ్మణులచే నిర్వహించిన చండి సప్తశతి హోమంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి సతీమణి వనజ గారు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గారు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ గారు,గౌరవ కౌన్సిలర్లు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ నూతన భవనం ప్రారంభం ద్వారా అన్నదానంతో పాటు ఆధ్యాత్మిక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అత్యంత గొప్ప సేవ అని అన్నదాన మహాదానమని సేవా భావంతో ఈ ట్రస్ట్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను వారు అభినందించారు ట్రస్ట్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ తూమ్ మధు, గౌరవ కౌన్సిలర్లు తోట రాజు,కొండ రాజశేఖర్, కొక్కుల బాలకృష్ణ, ట్రస్టు వ్యవస్థాపకులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ రిపోర్టర్ రాముకు ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ ఇటీవల మరణించగా బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పక్కనగల వారి నివాసానికి మంత్రి శ్రీధర్ బాబు చేరుకొని చిత్రపటానికి పువ్వులు అక్షంతలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ ప్రెస్ క్లబ్ సభ్యులు డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సతీష్, సంతు గౌడ్, సత్య న్యూస్ తెలుగు ప్రతినిధి టిసత్యనారాయణ గౌడ్, మరియు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వారి పాలకవర్గ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాచే శశిభూషణ్, సిగ్గం రాజేశం, ఉప్పట్ల శ్రీను, ఆకుల కిరణ్, అనంత రెడ్డ, కొండ శంకర్, అడ్వకేట్ రఘుతం రెడ్డి, హరి బంధువులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com